_విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.04.09.2018.**

# <u>ప్రమదంలో మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం</u>

ది.19.08.2018న కృష్ణాజిల్లా గూడూరు కట్ట వద్ద పోలీస్ కానిస్టేబుల్ శ్రీ బషీర్ అహ్మద్ (పిసి నెం.1802) రోడ్డు ప్రమాదానికి గురై హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. బషీర్ అహ్మద్ 2009 పోలీస్ నియామక బ్యాచ్‌కు చెందిన బషీర్ అహ్మద్ విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు పలు పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించగా, ప్రస్తుతం ఇంటిలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో 2009 సం॥ బషీర్ అహ్మద్ బ్యాచ్‌మెట్స్ అందరూ కలసి రూ.2.26 లక్షల నగదును సేకరించి ఆర్థిక సహాయం రూపంలో ది.4.9.18న విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి చేతుల మీదుగా బషీర్ అహ్మద్ కుటుంబానికి అందజేయడం జరిగింది.

కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు, క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారు, బషీర్ అహ్మద్ కుటుంబ సభ్యులు, 2009 సంవత్సరం పోలీస్ నియామక బ్యాచ్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుళ్ళు, విజయవాడ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

-- xx --